Estd. 1930.

Reg. N. M. 3152.

# జమీన్‌రైతు

సంపుటి — 20

సంచిక — 39

★

24—9—48

శుక్రవారం

'ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిప్రతిక 0-2-0 *

# ★ ప్రపంచ కుబేరుడేగాని యింతకంటే పరమలోభి లేడు ★

## సేవకులకు చిన్న బహుమానాలు పంపి వారివద్దనుండి నిర్బంధంగా ఎక్కువధనం గుంజుతాడు

★

ధర్మం జయించింది. అధర్మానికి తలెత్తుకోనని పరాభవం, అపజయం కలిగింది.

నైజాంగడ్డపై భారతసైన్యము విజయదుందుభుల మ్రోగించినది.

హైదరాబాద్ ప్రజాపోరాటానికి మహావిజయం చేకూరింది.

108-18 గంటల 'పోలీస చర్యలు' తదనంతరం గత శుక్రవారం సాయంత్రం 5.18 గం. లకు నవాబులొంగుబాటు ప్రకటనను రేడియోద్వారా గావించారు సంస్థానసైన్యాలను యుద్ధం విరమించి భారత సైన్యాలను నిరాఘాటంగా సికిందరాబాదుకుసాగనివ్వమని ఆజ్ఞాపించాడు.

ఒక సంవత్సరంపాటు భారతయూనియనుకు నవాబుకు నేస్తం . పొసగనివ్వకుండా, సంస్థానంలో మత దురహంకారులకు ప్రోత్సాహమిచ్చి బూకరింపులతో భారతయూనియన్ను, ప్రపంచాన్నిగూడా వంచింపదలచిన లాయకాలీ మంత్రివర్గం ఆత్మవంచన చేసుకొన్నది. నవాబు లొంగుబాటుతోగూడా ఆమంత్రివర్గం పతనమైంది.

నూటికి 87 మందిగల హిందూవర్గాన్ని దోపిడీచేసి, నూటికి పదముగ్గురుగూడాలేని తన వర్గ ఆధిపత్యంలో అచ్చం ముస్లింమతరాజ్యాన్ని నెలకొల్పి ఎర్రకోటపై అసఫ్‌జాహి పతాకాన్ని ప్రతిష్ఠిస్తానని మతసైత్యంతో వెర్రికేకలు పెట్టిన సయ్యద్ కాశింరజ్వీ బందీగా ఎర్రకోటకు కొనిపోబడుతున్నాడు. అతని మూకంతా చెండాడబడుచున్నది.

కాలగతిని గమనించి, సంస్థానాన్ని భారత సమాఖ్యలోచేర్చి, ప్రజాప్రతినిధులతో ప్రభుత్వరథం కొనసాగించమని హితబోధచేసినందుకుగా నిర్బంధింపబడ్డ స్వామి రామానందతీర్థాదిగాగల సంస్థాన కాంగ్రెస్‌నాయకులు విడుదల చేయబడ్డారు.

పరిపాలన మిలిటరీ గవర్నర్ చౌదరి చేతిలో వుంది. సంస్థానంలోని విషమపరిస్థితులు పునశ్శమించనిదే పరిపాలనలో ఎలాటిమార్పులు సంభవించవు. ఇది హైదరాబాద్‌లో యీవారపరిణామం.

★

హైదరాబాద్‌లో 5 కోట్ల ఎకరాల భూమివుంటే అందులో 3 కోట్ల ఎకరాలు పిరంకులు. ప్రజాకంటకులైన చిన్న.పెద్ద భూస్వాములక్రిందవుంది. ఈ భూస్వాముల పరిపాలనక్రింద రైతులు నలిగి చస్తున్నారు. అందువల్ల యీ విధానానికి ముందు స్వస్తిచెప్పనిదే హైదరాబాదులో ప్రజారాజ్యానికి తావులేదు. అవకాశంలేదు.

దీనికితోడు నవాబుచేసే విచిత్ర ప్రజాదోపిడి చూడండి.

అందులో ప్రసిద్ధుడు నవాబ్ పెద్ద భూస్వామి. ఈయనొక్కడికే దాదాపు 50 లక్షల ఎకరాలభూమి వున్నదట. దానిమీద సంవత్సరానికి రెండుకోట్ల రూపాయలు ఆదాయమొస్తుందట. అది చాలక



లండన్‌లో అంతర్జాతీయ యువజన మహాసభ జరిగింది. దానికి 28 దేశాలనుండి దాదాపు 400 మంది యువ బాల బాలికలు హాజరయ్యారు. బ్రిటిష్ సహాయప్రధాని హెర్బర్ట్ మారిసన్ యీ సభలను ప్రారంభించాడు, ఇందులో ఆయన ప్రారంభోపన్యాస మిస్తుండడం చూడనగును.

## నిజాం నవాబు వింతదోపిడి

జీతం తీసుకొంటాడట. ఈలెక్కప్రకారం నెలకు 3000 వేల పౌనులు, సంవత్సరానికి 380 వేల పౌనుల జీతం పొందుతాడు. అంటే సంవత్సరానికి 54 లక్షల రూపాయలు జీతంక్రింద తీసుకొంటున్నాడన్నమాట. ఇంత సంపాదించే ఆయన ఏమైన స్వంతానికి ఖర్చుపెట్టుకొంటాడా? లేనే లేదు. అవసరంలేని తుప్పుపట్టినపాతకారులో తిరగవలసిందే. తిండికి వారానికి 15 రూపాయలుగూడా ఖర్చు గాగూడదు. ఇలా దాచిపెట్టే ఆయనవద్ద బంగారు,మణులు అన్నీకలసి 750 కోట్ల రూపాయల వరకు చేర్చారు.

ఆయనకువుండడానికేమో 30 మహల్సున్నవి. ఆయన వుండేది మాత్రం ఒకపంచలో.

ప్రతిసంవత్సరం బంగారు కడ్డీలతోనిండిన ఒక లారీ ఆయన భవనానికి వస్తుంది. ఆలారీ బంగారుతో అట్లనే ఒకమూల నిల్పివుంచబడుతుంది. ప్రతిసంవత్సరం ఈవిధంగా బంగారుతో లారీలు ఒకదానివెనుక ఒకటి నిల్చివుంటవి. కాని వీటిని తాకే దిక్కువుండదు.

ప్రపంచశ్రేష్ఠుడైన యీయననుగూర్చి విచిత్రంగా చెప్పుకొంటారు. పాతచెప్పులు తుక్కయిపోయినా శ్రద్ధగా స్వయంగా పరిశీలించందే పారేయ్యనీయడట. గుడ్డలుచిరిగినా స్వయంగా కుట్టుకొంటాడట!

ఈ ఆశ...

ఆవల విస్తారు. దమ్మిడీ ఖరీదు చెయ్యని ఏదైనా వస్తువును తనసేవకులకు బహూకరిస్తాడు. మహామనత వహించిన రాజవంశీయులనుండి బహుమతి పొందినందుకు ప్రతిఫలితంగా 15 పౌన్లు(225రూ) సమర్పించుకోవాలి.

అతని ధనసంపాదనకు యింకొకసాదృశ్యం గూడా యిప్పుడు బయటపడింది. ఎన్నిరోజులనుంచో నిల్వచేసినతేనె పనికిరాకుండా చెడిపోగా వాటిని అందరకు బహూకరించి దానివల్ల 50,000 పౌనులు (7,50,000 రూ) సంపాదించాడట.

తనకు తనప్రజలంపై ఏదోపెద్ద ప్రత్యేకాభిమానం, ప్రేమవున్నట్టు కొన్నిప్రాంతాలలో సంచరిస్తాడట. ఈసంచారం పూర్తికాగానే ఆప్రాంత ప్రజలంపై ఒకకొత్తపన్ను విధిస్తారట. కారణం.. తనపాదధూళిచే ఆప్రాంతాన్ని పునీతంచేసినందుకు!

## తాను సంస్థానంలో పర్యటించినందుకుగా కొత్తపన్నుద్వారా ధనం దోచుకుంటాడు

★

ధనకాంక్షలో యీనవాబుకరవింకే గజనీ మహమ్మదు జ్ఞాపకానికొస్తున్నాడు. ఇండియా నుండి కొల్లగొట్టుకొనిపోయిన ధనరాసులను కౌగిలించుకొని కన్నీరుకార్చేవరకు గజనీకి ప్రాణం పోలేదట. అట్లనే యీనవాబుకు వున్నట్టుంది. అర్ధరాత్రైనాసరే తనసొమ్మును చూడాలని బయలుదేరుతుండట. అప్పుడు అర్చలకు పోయిచూచి సంతృప్తిపడందే ప్రాణం కుదుటబడదు. అందువల్ల ఆయనకొన్నవుడు తొందరగా చూచుటకు దగ్గరగావుండుటకు తనపడక దగ్గరనుండి, ఆటాను మెట్లుకట్టించుకొన్నాడట.

ఎంతటి నీచమైనా పాల్పడి, ప్రజలవద్దనుండి దోచిన యీధనాన్ని మనప్రభుత్వం వెంటనే స్వాధీనంచేసుకొని దేశాభ్యుదయానికి వినియోగించవలసివుంది.

సంస్థాన సంవత్సర ఆదాయం 24½ కోట్లరూపాయలు. ఈ ఆదాయం యిండియాలో చాలారాష్ట్రాలకులేదు. సాగుకుతేలని పనికివచ్చే భూమి అనంతంగావుంది. కృష్ణ- గోదావరి నీరును సక్రమంగా వినియోగపెట్టుకొంటే సంస్థానం సస్యశ్యామలం కాగలదు.

కాబట్టి భారతప్రభుత్వం, సంస్థానంలో శాంతి నెలకొల్పబడ్డ తర్వాతైనా నైజాం నవాబుని అధికారంలో ఎలాటి ప్రాముఖ్యంలేకుండా, సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా ప్రక్కరాష్ట్రాలలో చేర్చివేసి నైజాంవద్దమూల్గుతున్న ఆ ప్రజాపీడిత ధనాన్ని స్వాధీనంచేసుకోవటం ముఖ్యం. ఇది జరగనిపోతే మనం పొందిన విజయానికి విలువవుండదు. ఈ విజయం తిరుగ నవాబును గద్దెక్కించేదైతే భారత ప్రజలు హర్షించరు.

మా పాకిస్థాన్ బాబు
(కోటీశ్వరుడు జిన్నా)
3 పేజీలో
★
ఆంధ్రరాజకీయాలు
(పట్టాభి తగదు)
4 పేజీలో

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 16, ...

# జమీందారీ రద్దు బిల్లు

## శాసనసభా చర్చలు — మా సమీక్ష

(గతసంచిక తరువాయి.)

### అబ్దుల్ మజీద్

జమీందారీల రద్దుతోనే రైతుల కష్టాలు అంతం కాజాలవు. యీబిల్లువల్ల విప్లవాత్మకమగు మార్పులు జరిగి కొన్ని వంకరలు తీర్చబడవచ్చునవిరి.

ముస్లిం సభ్యులు ఏలాటి అభిప్రాయాలు గలిగియుండేది యీ మజీదుగారి విమర్శగూడా సాక్ష్యమిస్తుంది. వీరు నవాబులుగా వుండవలసిన వారుగాని ప్రజాభిప్రాయాలు ప్రకటించ నుపక్రమించే రకంకాదు.

### ధన్వాడ రామచంద్రరావుగారు

ఈబిల్లువల్ల రైతులకేదో మహోపకృతి కలుగుచున్నదని భావించి మీరు యీ శాసనమును రద్దుచేస్తున్నట్లున్నది. జమీందారీలు రద్దుకాకూడదనిరి.

మొదట బ్రాహ్మణ, తర్వాత క్రైస్తవ, ప్రఖ్యాత కంటివైద్యులుగా పేరుగాంచి సద్హృదయులని పేరుగన్న వీరు బెజవాడలో వుండిగూడా 30 మైళ్లలో మునగాలలో జరుగుచుండిన జమీందారీ దౌష్ట్యములు ప్రత్యక్షముగా కంటియెదుట చూస్తుండిన వీరుగూడా జమీందారీలు యింకా వుండాలనడం ఆశ్చర్యకరం. నిన్న గురుపాదంగారు మంత్రిగా నియామకమైనప్పుడు అయ్యో! వారికంటె ధన్వాడరామచంద్రరావుగారు యోగ్యులుగదా అని అనుకున్నవారికంతా వీరి సంకుచితాభిప్రాయాలు విన్నతర్వాత ఆశాభంగమైనది.

ఇలాంటివారు ఆయా సబ్జక్టులను క్షుణ్ణంగా చదవనిదే అభిప్రాయాలు సంతరించనిదే అక్కడి రైతులబాధలు చూడనిదే ఇలాంటి ధర్మసభల యందు ప్రవేశపెట్టడం పాపకారణం.

### అల్లూరు సత్యనారాయణరాజు

ఈరాష్ట్రంలో లక్షలాది ప్రజలకు ఇది పండుగ దినము అనిరి. జమీందారీలలో ఇన్నాళ్ళు వివరీతబాధలకు గురియైన రైతులకు యీబిల్లు ఆశాజ్యోతి కాగలదు. రెవిన్యూమంత్రి కళావెంకట్రావుగారు ఈబిల్లుతెచ్చినందుకు శాసనసభ్యులేగాక రైతులు వారినభినందించెదరు. ఆయనపేరు చిరస్థాయిగా నుండగలదు. జమీందారులుకూడా యీరద్దుకు కొంత సుముఖంగా నున్నప్పటికి ధన్వాడ రామచంద్రరావుగారు జమీందారీలు పటీవాటో నుండవలెననడం పరిహాసాస్పదం. జమీందార్లకు నష్ట పరిహారం ఎక్కువగా ఇస్తున్నారు.

జమీందార్లకు సొంతకమతాలు 50 ఎకరాలకు మించరాదు. దున్నేవారికే హక్కుండేట్లు శాసనం చేయవలెను. వ్యవసాయకూలీల దుఃస్థితి కూడా తేవలసియున్నది. 15 సంవత్సరాల రద్దువరకు వలయు ననిరి.

రాజాగారు యువకులైనా విషయం క్షుణ్ణంగా తెలిసినవ్యక్తి. ప్రజాసమస్యలలో అమూలాగ్రంగా తెలిసినవిజ్ఞాని. జమీన్‌రైతుల పక్షాన సభలో పోట్లాడేవారిలో వీరొకరు. నష్టపరిహారాన్నిగూర్చి వీరిఅభిప్రాయము విలువైనది. బీహారులో కోటి రూపాయల సాలీనావచ్చే దర్భాంగరాజాకంటే 15 లక్షలువచ్చే వెంకటగిరికి, మనం యెక్కువ యిస్తున్నాము. అత్యల్ప పరిహారం కానే పోకుండా తిరుగా సొంతకమతాలు గూడా విపరీతంగా పెంచారు. జమీందారీలలో బంజరు భూములన్నీ తప్పుడులెక్కలు సృష్టించి వారిసొంత కమతాల క్రిందికే మార్చివేసుకోగలరు. తర్వాత భూములన్నీ విక్రయించుట ద్వారా పరిహారం మొత్తం కంటేగూడా ఎక్కువసంపాదించగలరు. వెంకటగిరిలో సంవత్సరానికి లక్షలాది వరుమానం వచ్చేప్లేటు వుండేప్రదేశాలన్నీ గూడా బినామీక్రిందకు మార్చివేయబడినవి. వడుచున్నవి. సొంతకమతాల పెంపకాని కవకాశమివ్వడం మాత్రం కేవలంబ్లండరు ఆ ఊ అంటే హైకమాండు అడ్డం వస్తుంది. గన్, బిన్.

### వి. బి. మునుస్వామిపిళ్ళే

బిల్లునుబలపరుస్తూ రైతులను నిర్వచనము సిద్ధమైన కృషికులకి ఉపకరించుటలేదు. భూమి దున్నేవానికి పట్టాలు ఇవ్వటంలేదు. జమీందార్లకు ఇంతయెక్కువ నష్టపరిహారం యివ్వరాదనిరి.

పిళ్లెగారు కోరేకోర్కె చాలా క్లిష్టమైనది. ఈ సమస్య అంతటికి సంబంధించినదిగాని ఒక్క జమీందారీ విధానానికి మాత్రం సంబంధించినది కాదు.

### తెన్నేటి విశ్వనాధం

ఈరద్దుబిల్లు ప్రవేశపెట్టుట వెంకట్రావుగారి భాగ్యమనే. 1937-38 సంవత్సరములో కాంగ్రెసుప్రభుత్వమున్నూ తర్వాతవచ్చిన కాంగ్రెసుప్రభుత్వాల కృషిగూడా యీశాసనం రూపొందుటకు హేతువని, వారిని గూర్చి కొంచెమైనా సూచించియుండలేదనిరి. జమీందారీవిధానము రద్దుచేయతలచినచో పర్మనెంటు సెటిల్‌మెంటుక్రింద వచ్చిన వాటినిమాత్రం రద్దుచేసిన చాలి యుండెదిరి. తక్కిన ఇనాములు వగైరాలు వీటికి సంబంధించినవి కావనిరి. రద్దుబిల్లును జనరల్‌గా బలపరుస్తూ దాని వివరాలలో భిన్నాభిప్రాయమును వెల్లడించెదనని. 1936 సం॥ ఇనాములకు 1908 సం॥ ఇనాములకు భేదంలేదుగాన అన్నిటిని మినహాయించవలెననే అభిప్రాయమును వెల్లడించిరి. ఇనాముదారులు రైతువారీలో పట్టాదారుల వంటివారు. ఇనాములనుగూర్చి సమగ్రంగా పరిశీలించనిదే యిట్టి సంస్కరణలు అమలు జరుపరాదని అభిప్రాయపడెను రెవిన్యూమంత్రి జరుపతలచిరి. జమీందారీలను త్వరగా రద్దు చేయదలచినచో పరిహారవిషయం అధికారులకు వదలిపెట్టవలెగాని శాసనసభ జోక్యంపుచ్చుకొనరాదనిరి. నష్టపరిహార విషయంలో చాలాలోపము లున్నవనిరి. నష్టపరిహారం నిర్ణయించుటలో దాని సాలీనా ఆదాయము నుబట్టి నిర్ణయించవలెనే గాని విస్తీర్ణంపు లెక్కప్రకారం విలువను లెక్కించి దానిపై పరిహారం నిర్ణయించరాదనిరి. జమీందారీలన్నిటికి ఒకే విధమైన పరిహారంగాకుండా చిన్న జమీందారులకు ఎక్కువపరిహార మివ్వవలెననిరి. ఈదేశంలో వ్యక్తిగత ఆస్తులు కష్టార్జితములు. అట్టివి ఆక్రమించుకొనునప్పుడు సరియైన పరిహార మివ్వదగును. కావలసిన యెడల కొన్నింటినైనా యివ్వవలెయును. లక్షలాది ప్రజలను (అంటే యినాందార్లు జమీందార్లు అని అర్థం) నిరాధారులను చేయవద్దని ప్రార్థించిరి.

ఈ విశ్వనాధంగారికి యీనాందారీ జమీందారీ పద్ధతిలో సొంత సంబంధంగలదు. అందువల్లనే ప్రకాశం పంతుల ప్రధాన శిష్యుడైన తాను మొదటనుంచీ వ్యతిరేకిగానున్నారు. ఈబిల్లు శాసనంగాకుండా చేయుటలోనూ, ఆలస్యం చేయుటలోనూ, వీరిసర్వశక్తిని ధారపోసినారు. అంతర్వాహినిగా, వ్యతిరేకంగా జేసిన కృషికి జమీందార్లు యినాందార్లు శాశ్వతంగా ఋణపడి యుంటారు. జమీందార్లకంటే కూడా వీరివాదం యింకా సంకుచితంగానుంటుంది ఇనాములగూర్చి సమగ్రంగా కళామంత్రి విచారణ చేయలేదంటాడు. ప్రకాశం కమిటీ సమయంలో తాను సారధిగా నుండిగూడా జమీందారీలను, ఇనాములను, గూర్చి విచారణ జరుపవలసినట్లు శాసనసభా తీర్మానముండినా, జమీందారీలను గూర్చి మాత్రం విచారణజరిపి, యినాందారీ విచారణ మాత్రం సమగ్రంగా జరుపకుండా తప్పించుకున్నారు. దీనికి ప్రకాశంపంతులు కంటే విశ్వనాధం యెక్కువ బాధ్యులు. ఎప్పుడైనా ప్రజల ఎదుట వీరు సమాధానం చెప్పవలసి యుంటుంది. వీరివాదాలు కేవలం పేలవమైనవి కావున వీటిని గూర్చినవిమర్శ అనవసరం. ప్రత్యేకంగా కొన్ని ఎస్టేట్లకు కొనుగోలు మొత్తమైనా పరిహారమివ్వమంటాడు 1938సం॥లో వీరుచేసిన ఋణచట్టంలో ఎక్కువ వడ్డీకోసున్న ప్రాంసరినోటు అసలు ఫాయిదాలు కట్టి టాన్స్‌ఫరు జేసుకొన్న ఆసా

—తరవ 1-వ పేజీలో.

ఢాం ★
దీపావళి వినబడుచున్నది!
అన్నిరకాలు
కొత్త రకాలు
లేని రకాలు
టపాసాలకు
ఎలిగెంటు స్టోర్సు
నెల్లూరు

For
Quality
&
Durabliity
Please Visit
Your old Friends
Elegant Stores
NELLORE
★
Retail Distributors For
BINNY
&
METTUR
GOODS
★
Available For Controlled Rates
Please don't Pay More.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore-